www.aksharadarbar.com
శనివారం 31, ఆగస్టు 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :178 | పేజీలు : 05 | వెల : 05



రాష్ట్రానికి రెడ్ అలర్ట్..

- తెలంగాణకు భారీ వర్షసూచన
- కురుస్తున్న వానలు
- లోతట్టు కాలనీలు జలమయం

03

హైడ్రా యాక్షన్ షురూ..

- ఆరుగురు అధికారులపై క్రిమినల్ కేసులు
- హైడ్రా సిఫారసుతో ఆర్థిక నేర యూనిట్ లో నమోదు
- అక్రమార్కుల్లో గుబులు

04

తగ్గేదేలే..!

కాటారం లో సిండికేట్ పుష్ప

- సిండికేట్ పుష్పాగా రెడ్డి సాబ్ అవతారం
- గోవాను తలపిస్తున్న కాటారం
- వైన్ షాపుల్లో దొరకని కేఫ్ బీర్లు బెల్ట్ షాపుల్లో ప్రత్యక్షం
- రెడ్డి సాబ్ లిక్కర్ మాఫియాకు నిలువెత్తు సాక్షాత్కారం

02

పుష్ప సినిమా మాదిరిగానే జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్‌లో హన్మకొండ ప్రాంతానికి చెందిన రెడ్డిసాబ్ సిండికేట్ పుష్పగా ఎదిగిన తీరు.. అక్రమంగా ఎదగాలనుకున్న వారికి ఆదర్శప్రాయుడని చెప్పవచ్చు. రెడ్డి సాబ్ తన అక్రమ లిక్కర్ మాఫియాకు మొదటడుగు పాలసీ విధానమే సిండికేట్. డ్రా పద్ధతిలో వైన్ షాపులను దక్కించుకునే నిర్వాహకులను రెడ్డి సాబ్ టార్గెట్ చేసుకుంటాడు. ఆ వెనువెంటనే తన బ్రాడ్ మెంటాలిటీని ఉపయోగించి నయానో భయానో చెల్లించడం లేదంటే తన ధన, అంగ బలాన్ని వినియోగించి లొంగతీసుకోవడం రెడ్డి సాబ్ నైజం. ఈ క్రమంలోనే రెడ్డిసాబ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ మండలాలను తన చేతిలోకి తీసుకున్నాడు. తాను అనుసరించే అక్రమ వ్యాపార వ్యూహానికి ఎక్సైజ్ శాఖ అధికారులు, కొందరు మీడియా, ప్రజాప్రతినిధులను మచ్చిక చేసుకుని తన లిక్కర్ మాఫియాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నాడు . –అక్షర దర్బార్, కాటారం

భూపాలపల్లి బాల రక్షా భవన్‌లో కొంతమంది సిబ్బంది ఉద్యోగం రెన్యూవల్ కాకుండానే ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిసింది. నిజానికి కాంట్రాక్ట్ రెన్యూవల్ లేనిదే ఏ ఒక్క ఉద్యోగి కూడా హాజరుకావడానికి ఉండదని మార్గదర్శకాలు చెబుతున్నాయి. అంతేకాకుండా అటు ప్రభుత్వానికి ఇటు ఉద్యోగులకు కాంట్రాక్టు అగ్రిమెంట్లు లేనప్పుడు ఎలాంటి సంబంధాలు ఉండవు. కానీ వీటన్నింటిని తుంగలో తొక్కి భూపాలపల్లి జిల్లాలోని బాల రక్షా భవన్‌లో కొందరు కాంట్రాక్టు రెన్యూవల్ కానప్పటికీ సంబంధిత శాఖ అధికారుల అండదండలతో విధులకు హాజరవుతున్నట్లు సమాచారం. అంతేగాకుండా వీరు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆన్లైన్ అటెండెన్స్ యాప్‌లో విధులకు హాజరవుతున్నట్లుగా – దొంగచాటుగా హాజరు నమోదు చేస్తున్నారు. ఈ తతంగం తెలిసినప్పటికీ జిల్లా సంక్షేమ అధికారి సైతం నిమ్మకు నీరెత్తినట్లు చూస్తూ ఉండడం అనుమానాలకు తావిస్తోంది. కాంట్రాక్టు ముగిసిన తర్వాత సదరు ఉద్యోగుల పేర్లను ఆన్లైన్ లో తొలగించాలి. కానీ, అధికారుల పర్యవేక్షణ లోపంతో దర్జాగా విధులు నిర్వహిస్తున్నారు.

- అక్షరదర్బార్, నిఘా విభాగం

03

- కాంట్రాక్టు ముగిసినప్పటికీ అనధికారికంగా హాజరు
- ఆన్ లైన్ అటెండెన్స్ యాప్‌లో దొంగచాటుగా నమోదు
- కార్యాలయంలో ముఖ్య దస్త్రాలు మాయం!
- రెన్యూవల్ కాని సిబ్బందిపైనే అనుమానాలు
- భూపాలపల్లి బాల రక్షా భవన్‌లో గందరగోళం

ఇష్టారాజ్యం!

నిబంధనలకు విరుద్ధంగా సిబ్బంది విధులు

- ఇక్కడ దందాలకు జిల్లా స్థాయిలోని ఓ అధికారి సంపూర్ణ సహకారం
- పౌరసరఫరాల సంస్థలో ఆయనపై గతంలోనే అక్రమాల ఆరోపణలు
- వారికే ఈ గోదాము వద్ద పనిచేసే అవకాశం!
- ప్రభుత్వ నిఘా విభాగాల ఆరాలో వెలుగులోకి..

హనుమకొండ ఎంఎల్ఎస్ గోదాము వద్ద అవగాహనతో కరప్షన్

05

అక్రమార్జనే టార్గెట్!

పౌరసరఫరాల సంస్థలో కొందరు అధికారులు అక్రమార్జనే తమ టార్గెట్ గా ముందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఆమ్ దాన్ ఎక్కువగా ఉండే పోస్టులను దక్కించుకొని అందిన కాడికి దండుకుంటున్నారు. అవగాహనతో సమకూరిన ఆదాయాన్ని వాటాలుగా పంచుకుంటున్నట్లు తెలుస్తోంది. హనుమకొండలోని మండల లెవెల్ స్టాక్ (ఎంఎల్ఎస్) పాయింట్ గోదాము వద్ద జరుగుతున్న అక్రమాల్లోనూ ఇదే పరిస్థితి కొనసాగుతున్నట్లు సమాచారం. నెలనెలా ఇక్కడ చౌక దుకాణాలకు అందజేసే ప్రజాపంపిణీ వ్యవస్థ (పీడీఎస్) రైస్ నుంచి తూకం వేయకుండా రూ.లక్షల బియ్యాన్ని మిగులుచుకొని మార్కెట్ కు తరలిస్తుండటం, సన్నబియ్యాన్ని రేషన్ డీలర్లకు అందజేస్తుండటం ద్వారా డబ్బు వసూళ్లకు పాల్పడుతుండటం వంటివన్ని కూడా బాధ్యతగల అధికారుల మధ్య కుదిరిన అవగాహనతోనే సాగుతున్నట్లు తెలిసింది. ప్రధానంగా పౌర సరఫరాల సంస్థలోని ఓ అధికారి పూర్తిగా అన్నీ తానై సహకరిస్తుండటం వల్ల ఈ గోదాము వద్ద అక్రమాలు సాఫీగా నడుస్తున్నట్లు సమాచారం. సహకరిస్తున్నట్లు తెలిసింది. ఈ అధికారి పౌరసరఫరాల సంస్థలో ఉద్యోగంలో చేరినప్పటి నుంచి ఈ అధికారి ట్రాక్ రికార్డు పరిశీలిస్తే గతంలో ఏకంగా ఓ కుంభకోణంలోనే పాత్రధారిగా ఆరోపణలను ఎదుర్కొన్నారు.

-అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

కాటారంలో సిండికేట్ పుష్ప



- సిండికేట్ పుష్పగా రెడ్డి సాబ్ అవతారం
- గోవాను తలపిస్తున్న కాటారం
- వైన్ షాపుల్లో దొరకని కేఎఫ్ బీర్లు బెల్ట్ షాపుల్లో ప్రత్యక్షం
- రెడ్డి సాబ్ లిక్కర్ మాఫియాకు నిలువెత్తు సాక్షాత్కారం

అక్షర దర్బార్,కాటారం: ఇటీవల పాన్ ఇండియా సినిమాగా వచ్చిన పుష్ప సినిమా చూసే ఉంటాం కదా.అందులో హీరో అల్లు అర్జున్ ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తూ సిండికేట్ వ్యవస్థను తయారు చేసుకుని సిండికేట్ పుష్పగా ఎదుగుతాడు.సేమ్ ఆ సినిమా మాదిరిగానే జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్లో హన్మకొండ ప్రాంతానికి చెందిన రెడ్డిసాబ్ సిండికేట్ పుష్పగా ఎదిగిన తీరు అక్రమంగా ఎదగాలనుకున్న వారికి ఆదర్శప్రాయుడని చెప్పవచ్చు.రెడ్డి సాబ్ తన అక్రమ లిక్కర్ మాఫియాకు మొదటడుగు పాలసీ విధానమే సిండికేట్. డ్రా పద్ధతిలో వైన్ షాపులను దక్కించుకునే నిర్వాహకులను రెడ్డి సాబ్ టార్గెట్ చేసుకుంటాడు. ఆ వెనువెంటనే తన బ్రాడ్ మెంటాలిటీను ఉపయోగించి నయానో భయానో చెల్లించడం లేదంటే తన ధన,అంగ బలాన్ని వినియోగించి లొంగతీసుకోవడం రెడ్డి సాబ్ నైజం.ఈ క్రమంలోనే రెడ్డిసాబ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ మండలాలను తన చేతిలోకి తీసుకున్నాడు.తాను అనుసరించే అక్రమ వ్యాపార వ్యూహానికి ఎక్సైజ్శాఖ అధికారులు,కొందరు మీడియా,ప్రజాప్రతినిధులను మచ్చిక చేసుకుని తన లిక్కర్ మాఫియాను యథేచ్ఛగా కొనసాగిస్తుంటుండగా పుష్ప సినిమా చూడడం కష్టమర్ల వంతైంది.సిండికేట్ మద్యంలో భాగంగా కాటారం మండలంలో మూడు వైన్ షాపులు ఉండగా ఒక్కటి గంగారం క్రాస్ వద్ద మరోకటి కాటారం మండల కేంద్రంలో నడిపిస్తుండగా మూడోది హోల్సేల్ కోసమే షాపును ఉపయోగిస్తుండడం విశేషం. కాగా మూడో వైన్షాపును బెల్ట్ షాపుల కోసమే సెపరేట్గా హోల్సేల్గా వాడుతుండగా రోజుకో కొత్త బెల్టాషపులు పుట్టుకొస్తూ సిండికేట్ మద్యం దందాకు బలాన్ని చేకుర్చుతుంది.ఇలా రెడ్డిసాబ్ తన సిండికేట్ సామ్రాజ్యాన్ని క్రమక్రమంగా పెంచుకుంటూ అందనంత ఎత్తుకు చేరుకున్న తీరు పష్ప తీరును తలపిస్తుండగా పట్టించుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు,వ్యవస్థ6 వ్యవహరిస్తున్న తీరు చర్చనీయాంశం గా మారింది.

వ్యవస్థనే శాసిస్తున్న పుష్ప(రెడ్డిసాబ్)

తన అక్రమ లిక్కర్ దందాలో జగమెరిగిన రెడ్డిసాబ్ ఓ వ్యవస్థనే మెయింటేన్ చేస్తున్న తీరు అందరినీ విస్మయానికి గురి చేస్తుంది.ఎక్కడ మంథని ప్రాంతం ఎక్కడ తెలంగాణ రాష్ట్రం అని చర్చించుకునేలా రెడ్డి సాబ్ ఎదిగిన తీరు చర్చనీయాంశమతువుంది.సిండికేట్ దందానే ప్రధాన లక్ష్యంగా ఎంచుకున్న రెడ్డిసాబ్ ప్రభుత్వ పెద్దలు,ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల అండదండలతో ముందుకుసాగుతుండగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తన వైన్ షాపులకు ఓ రాష్ట్రం పేరుతో పాటు దేవుడి పేర్లను వాడుకుంటూ లిక్కర్ మాఫియాను రాజ్యమేలుతున్నాడు.తాను బయటికి వెళ్తుందంటే చాలు కమీషనర్ స్థాయి అధికారి నుండి కిందిస్థాయి సిబ్బందికి ఆదేశాలు వస్తాయంటే అర్థం చేసుకోవచ్చు రెడ్డిసాబ్ స్టామినా ఏంటో.ఈ క్రమంలోనే రెడ్డిసాబ్ పర్యవేక్షణలో కాటారం మండలకేంద్రంలో పక్క పక్కనే రెండు వైన్షాపులు ఉండగా ఒకటి రిటైల్ గా మరొకటి బెల్టాషపులకై హోల్సేల్ గా నడుస్తున్నాయి.ప్రభుత్వ నిబంధనల ప్రకారం హోల్సేల్ లిక్కర్ సేల్ అనేది లేకపోగా రెడ్డిసాబ్ సెపరేట్గా తన వ్యవస్థతో ఏకీభవించుకుని నడిపించుకుంటున్న తీరు తన పలుకుబడి ఏంటో నిరూపిస్తుంది.

హోల్ సేల్ షాపు శనివారం ఫుల్ ఓపెన్

రెడ్డిసాబ్ ఆదేశానుసారమో ఏమో కాని కాటారం మండల కేంద్రంలోని హోల్సేల్ గా నిర్వహించబడుతున్న దేవుడి పేరుతో గల వైన్షాపు శనివారం ఫుల్గా ఓపెన్ చేసి నడిపించారు.అక్షర దర్బార్లో గత రాత్రి సిండికేట్ పుష్ప రేపటి సంచికలో వస్తుందనే సమాచారం అందించగా అప్రమత్తమైన రెడ్డిసాబ్ శనివారం వైన్షాపు షటర్ను పూర్తిగా ఓపెన్ చేయించి నడిపించారు.అయితే ఇదే రోజున కాటారం ఎక్సైజ్ ఎస్సై కిష్టయ్య శనివారం వైన్షాపుని తనిఖీ చేసిన తీరు పలు అనుమానాలకు దారి తీసింది.వైన్ షాపును తనిఖీలు చేసిన ఎక్సైజ్ ఎస్సై కిష్టయ్య షాపులోని రిజిష్టర్ ను పరిశీలించి మద్యం బాటిళ్లను సైతం పరిశీలించారు.కాగా నిత్యం హోల్సేల్ వైన్షాపు షటర్ను మూసివేసుంచే నిర్వాహకులు ఎక్సైజ్ ఎస్సై కిష్టయ్య తనిఖీలు నిర్వహించే రోజే ఓపెన్ కావడంపై మద్యం ప్రియులు పలు కామెంట్లు చేస్తున్నారు.ఏదేమైనా కాటారం సబ్ డివిజన్ పరిధిలో ఎక్సైజ్ శాఖ వ్యవహరిస్తున్న తీరు చర్చనీయాంశమవుతుండగా పట్టించుకోవాల్సిన పాలకవర్గం,ప్రతిపక్షాలు,మిన్నకుండడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

అమ్మిందే తాగాలి

కాటారం సబ్ డివిజన్ వైన్ షాపల నిర్వాహకులు అమ్మిన మద్యాన్నే తాగేలా సిస్టంను తయారు చేసుకున్నారు.కాదు కూడదంటే నో స్టాక్ బోర్డులు పెట్టి ఏం చేసుకుంటారో చేసుకోండని వార్నింగ్ ఇస్తుంటారు.సాధారణంగా మద్యం ప్రియులు కేఫ్ బీర్లను అత్యంత ఇష్టంగా తాగుతూ ఉంటారు.అయితే కాటారం వైన్షాపుల్లో అమ్మాల్సిన కేఫ్ బీర్లను స్టాక్ లేదని బెల్ట్ షాపుల్లో దొరుకుతుందని తీసుకోండని వారే చెప్పడం విడ్డూరం. కష్టమర్కు ఒక బీర్ కు ప్రింట్ రేట్గా అమ్మాల్సి ఉంటుండగా అదే బెల్ట్ షాపుకైతే రూ.30 అదనంగా పెంచేసి ఏకంగా కేస్లుగా విక్రయించడంలో లాభం ఉంటుందనేది ఓపెన్ టాక్.దీంతో బెల్ట్ షాపుల్లోనే కేఫ్ బీర్లు దొరుకుతుండగా చేసేదేం లేక రూ.200లకు కొనుగోలు చేస్తూ కేఫ్ బీర్ల ఫ్యాన్స్ జేబులు గుల్ల చేసుకుంటున్నారు.ఏకంగా బెల్టాషపుల నిర్వాహకులు ఏకంగా బీర్లను షాపుల ముందే ఉంచుతూ దర్జాగా అమ్ముతుండగా తాగి పడేసిన బీర్లను డిజైన్గా పేర్చి తమ దందాకు అడ్డెవరని బహిరంగంగానే ఛాలెంజ్ విసురుతున్నాడు.ఇలా రెడ్డి సాబ్ లిక్కర్ మాఫియా అంచెలంచెలుగా ఎదుగుతున్న తీరు అక్రమ వ్యాపారులకు ఆదర్శంగా నిలుస్తుండగా ప్రశ్నించాల్సిన వ్యవస్థ జీ హుజూర్ అంటూ సలాం కొడుతున్న తీరు సిగ్గుచేటని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులను రెడ్డి సాబ్ లిక్కర్ మాఫియాను అరికట్టాలని లేందటే రాబోయే రోజుల్లో భారీ మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడే అవకాశాలు లేకపోలేదు.

గోవా కాదు.. కాటారమే..

గోవా ..పర్యాటకుల ప్రాంతంగా విరాజిల్లుతుండగా ...మన దేశం నుండే కాకుండా ఇతర దేశాల నుండి అధిక సంఖ్యలో సందర్శకుల తాకిడి ఎక్కుగా ఉంటుంది.ఈ నేపథ్యంలో అక్కడి ప్రభుత్వం మద్యంపై జీఎస్టీని మినహాయింపు ఇవ్వడంతో తక్కువ ధరలకే లిక్కర్ దొరుకుతుందనేది మనకు తెలిసిన విషయమే .అయితే లిక్కర్ మాఫియా డాన్గా పిలువబడుతున్న రెడ్డిసాబ్ అండదండలతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మరో గోవాను తలపిస్తున్న తీరు అందరినీ ఆశ్చర్యంలో ముంచేస్తుంది. కూల్ డ్రింక్స్ , జిరాక్స్ షాపులు, హోటళ్లు వంటి దుకాణాల్లో ఎక్కడపడితే అక్కడ గోవాలో లిక్కర్ ఎలాగైతే దొరుకుతుందో కాటారంలో సైతం లిక్కర్ అందుబాటులో ఉంటుండగా ఎక్సైజ్ శాఖ అధికారులు మౌనంగా ఉంటున్నారు. కాటారంలో ప్రతీ పది ఇళ్లకో బెల్ట్ షాపులు పుట్ట గొడుగుల్లా వెలుస్తుండగా లిక్కర్ డాన్ రెడ్డిసాబ్ తన ధన బలంతో అడ్డుచెప్పకుండా అందరినీ మేనేజ్ చేసుకుంటున్న తీరు ప్రభుత్వ పరిపాలన తీరుకు మాయని మచ్చను తీసుకొస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.ఇలా తన సిండికేట్ విధానంతో రెడ్డి సాబ్ కాటారం సబ్ డివిజన్లో లిక్కర్ సామ్రాజ్యాన్ని ఏలుతుండగా ప్రశ్నించాల్సిన వ్యవస్థ మూగబోతున్న తీరు ఎవ్వరికీ అందుచిక్కడం లేదు.

ఎక్సైజ్ అధికారులు తీరుపై ఆటోవాలాల రాస్తారోకో

సిండికేట్ పుష్పాగా అవతారమెత్తిన రెడ్డిసాబ్ ఇష్టారీతిగా తన లిక్కర్ అక్రమ దందాను విస్తరించుకుంటుండగా ఎక్సైజ్ శాఖ అధికారుల దాడులు మాత్రం సామాన్యులపైనే కొనసాగుతున్నాయి.ఇందుకు నిదర్శనమే కాటారం మండలంలోని ధర్మసాగర్ గ్రామానికి చెందిన మాదరబోయిన సతీష్ ఆటోను ఎక్సైజ్ అధికారులు సీజ్చేసిన తీరు.సతీష్ తన ఆటోలో గంగారం ఎక్స్ రోడ్డు నుండి ప్యాసింజర్లను తీసుకెళ్తుండగా గంగారం గ్రామానికి చెందిన ఓ మహిళ ఆటోలో ఎక్కింది. సతీష్ మిగతా ప్యాసింజర్ల తో పాటు సదరు మహిళను ఆటోలో ఎక్కించుకుని తీసుకెళ్తుండగా ఎక్సైజ్ అధికారులు అడ్డుపడి తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో భాగంగా సదరు మహిళ వద్ద నుండి గుడుంబాను స్వాధీనం చేసుకున్న అధికారులు గుడుంబాను తరలిస్తున్న మహిళపై కేసు చేయకపోగా , తెలియకుండా ఎక్కించుకున్న సతీష్ ఆటోనే సీజ్ చేసి చేతులు దులుపుకున్న తీరు చర్చనీయాంశంగా మారింది.దీంతో ఆగ్రహం చెందిన మండల ఆటో డ్రైవర్లు తమ యూనియన్ ఆధ్వర్యంలో కాటారం మండలకేంద్రంలోని ప్రధాన రహదారి వద్ద ఎక్సైజ్ అధికారుల తీరుపై రాస్తారోకో నిర్వహించారు.సుమారు 100 మంది ఆటోడ్రైవర్లు రెండు గంటల పాటు ధర్నా నిర్వహించగా కిలోమీటర్ల మేర ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. లిక్కర్ మాఫియా బడాబాబులకు వత్తాసు పలుకుతున్న ఎక్సైజ్ అధికారులు కేవలం అమాయకులపైనే నామమాత్రపు దాడులతో దోషులుగా తేల్చి ఎక్సైజ్ అధికారుతు తమ ప్రతాపాన్ని చూపిస్తున్నారని మండిపడ్డారు.సతీష్కు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని నిజనిజాలు తెలుసుకోకుండా ఆటోను సీజ్ చేయడంతో వారి కుటుంబం రోడ్డున పడిందని ఆటోవాలాలు ఆవేదన వ్యక్తం చేశారు.ఎక్సైజ్శాఖ అధికారులు వచ్చేవరకు తమ ధర్నాను విరమించేది లేదని ఎండలోనే బైఠాయించగా విషయం తెలుసుకున్న కాటారం సీఐ నాగార్జున రావు ధర్నా ఘటన వద్దకు వచ్చి ఆటో డ్రైవర్లతో మాట్లాడి సమస్యను పరష్కరించేలా కృషి చేస్తానని హామి ఇచ్చారు.దీంతో శాంతించిన ఆటోడ్రైవర్లు తమ ధర్నాను విరమించగా కాటారం సబ్డివిజన్ ఎక్సైజ్ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు ఎదురవుతున్నాయి.



అక్షర దర్బార్ లో నిన్న రాత్రి సంచిక వస్తుందని తెలపక ముందు కాటారం నడుస్తున్న హోల్ సేల్ వైన్ షాప్

కాటారం లోని రిటైల్ పక్క షాప్ లో తనిఖీలు చేపడుతున్న కాటారం ఎక్సైజ్ ఎస్సై కిష్టయ్య..

ఇష్టారాజ్యం..!

- నిబంధనలకు విరుద్ధంగా విధులు
- కాంట్రాక్టు ముగిసినప్పటికీ అనధికారికంగా హాజరు
- ఆన్ లైన్ అటెండన్స్ యాప్ లో దొంగచాటుగా నమోదు
- కార్యాలయంలో ముఖ్య దస్త్రాలు మాయం!
- రెన్యూవల్ కాని సిబ్బందిపైనే అనుమానాలు
- భూపాలపల్లి బాల రక్షా భవన్ లో గందరగోళం

అక్షర దర్బార్, భూపాలపల్లి:

భూపాలపల్లి బాల రక్షా భవన్‌లో కొంతమంది సిబ్బంది ఉద్యోగం రెన్యూవల్ కాకుండానే ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిసింది. నిజానికి కాంట్రాక్ట్ రెన్యువల్ లేనిదే ఏ ఒక్క ఉద్యోగి కూడా హాజరుకావడానికి ఉండదని మార్గదర్శకాలు చెబుతున్నాయి. అంతేకాకుండా అటు ప్రభుత్వానికి ఇటు ఉద్యోగులకు కాంట్రాక్టు అగ్రిమెంట్లు లేనప్పుడు ఎలాంటి సంబంధాలు ఉండవు. కానీ వీటన్నింటిని తుంగలో తొక్కి భూపాలపల్లి జిల్లాలోని బాల రక్షా భవన్‌లో కొందరు కాంట్రాక్టు రెన్యూవల్ కానప్పటికీ సంబంధిత శాఖా అధికారుల అండదండలతో విధులకు హాజరవుతున్నట్లు సమాచారం. అంతేకాకుండా వీరు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆన్లైన్ అటెండెన్స్ యాప్‌లో విధులకు హాజరవుతున్నట్లుగా దొంగచాటుగా హాజరు నమోదు చేస్తున్నారు. ఈ తతంగం తెలిసినప్పటికీ జిల్లా సంక్షేమ అధికారి సైతం నిమ్మకు నీరెత్తినట్లు చూస్తూ ఉండడం అనుమానాలకు తావిస్తోంది. కాంట్రాక్టు ముగిసిన తర్వాత సదరు ఉద్యోగుల పేర్లను ఆన్లైన్ లో తొలగించాలి. కానీ, అధికారుల పర్యవేక్షణ లోపంతో దర్జాగా విధులు నిర్వహిస్తున్నారు.

అసలేం జరిగింది..

గత మార్చి నెలలో బాల రక్షా భవన్‌లోని ఇద్దరు సిబ్బంది కాంట్రాక్ట్ పూర్తి అయింది. అయినప్పటికీ తూతూ మంత్రంగా కార్యాలయానికి హాజరువుతుండగా... తాజాగా మరో ముగ్గురు సిబ్బంది కాంట్రాక్టు ఒప్పందం కూడా ముగిసింది. అయితే గతంలో సిబ్బంది హాజరైతే ఏమి చేశారు అని వీరు కూడా కార్యాలయానికి హాజరు అవుతూ వస్తున్నారు. గతంలోని పాలనాధికారి వీరందరి అనుభవ దృవీకరణ పత్రాలను పరిశీలించి తప్పుడు పత్రాలుగా నిర్ధారించారు. దీంతో ఈ విషయంపై అదనపు కలెక్టర్ ను విజిలెన్స్ విచారణ అధికారిగా నియమించినా ఇంత వరకు తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ఉద్యోగాలు పొందిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇదిలా ఉండగా బాల రక్షా భవన్‌లో కొన్ని ముఖ్య దస్త్రాలు మాయమయినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. మరి ఆ దస్త్రాల్లో ఏ ముంది... అంతగా వాటిని మాయం చేయాల్సిన అవసరం ఏమొచ్చింది అనేది అర్థం కాని ప్రశ్న. అయితే కాంట్రాక్టు ముగిసిన సిబ్బందే ఫైళ్లను మాయంచేసి ఉంటారని గుసగుసలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి కాంట్రాక్టు సిబ్బంది నియామకాల్లో 11 నెలలకు ఒకసారి.. తరువాత మరో 11 నెలలకు పీరియర్ రెన్యూవల్ చేయడం ఆనవాయితీ. కానీ కొన్ని సంవత్సరాలుగా బాల రక్షా భవన్‌లో పనిచేసే సిబ్బంది ఆడింది అట పాడింది పాటగా సాగుతోంది. అనధికారికంగా హాజరవుతున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని నిరుద్యోగ సంఘాలు సంబంధిత శాఖ డైరెక్టర్‌ను కోరుతున్నారు.

రహదారిపై ధర్నా చేస్తున్న వోల్వో డ్రైవర్లు

సింగరేణి ఓసీ -3 వద్ద డ్రైవర్ల ధర్నా..

అక్షర దర్బార్,భూపాలపల్లి: గణపురం మండలంలోని బస్వరాజుపల్లి సింగరేణి ఓపెన్ కాస్ట్–3 లో విధులు నిర్వహిస్తున్న వాల్వో డ్రైవర్లు శనివారం ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. యాజమాన్యం రెండు నెలలుగా వర్షాల నెపంతో ఉపాధి కల్పించకుండా ఇబ్బందులకు గురి చేస్తోందని, ప్రశ్నిస్తే విధుల్లో నుంచి తొలగిస్తామని భయాందోళనకు గురి చేస్తున్నారని వాపోయారు. సింగరేణి కోసం భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు కాకుండా పక్క రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులకు వాల్వో డ్రైవర్లుగా ఉపాధి కల్పిస్తూ.. స్థానికులకు మొండి చేయి చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక వాల్వో డ్రైవర్లను వీధుల్లోకి తీసుకోవాలని వారు కోరారు.

నర్సంపేట ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ గా రామ్మూర్తి

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట పట్టణ కేంద్రంలోని జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ గా రామ్మూర్తి నియామకమయ్యారు. గతంలో ఇక్కడ పని చేసిన డాక్టర్ గోపాల్ పదవీ విరమణ చేయగా ఆయన స్థానంలో రామ్మూర్తి నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. సిబ్బంది, వైద్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న రామ్మూర్తి

రెడ్ అలర్ట్..

తెలంగాణకు భారీ వర్ష సూచన

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. మధ్య బంగాళాఖాతంలో ఏర్పడ్డ తీవ్ర అల్పపీడనం శనివారం ఉదయం వాయుగుండంగా మారింది. దీని ప్రభావంతో రాగల రెండు రోజులు తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు రాష్ట్రానికి రెడ్ అలర్ట్ జారీ చేశారు. ముఖ్యంగా నల్లగొండ, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్, నారాయణ పేట జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. గంటకు 30–40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందన్నారు. కాగా, ఇప్పటి వరకు నారాయణపేటలో అత్యధికంగా 13 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈక్రమంలోనే కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది హైదరాబాద్ వాతావరణ కేంద్రం. ఇక ఆదిలాబాద్, కొమరం భీం అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట, మహబూబ్‌నగర్, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నగర్ కర్నూల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు.

పరామర్శ..

అక్షర దర్బార్, దుగ్గొండి: మండలంలోని వెంకటాపురం బీసీ కాలనీకి చెందిన మోకుదెబ్బ మండల కార్యదర్శి, గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు పొగాకు రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తండ్రి సాంబయ్య గౌడ్ ఇటీవల మృతి చెందాడు. కాగా, మోకుదెబ్బ నాయకులు శనివారం మృతుడు సాంబయ్య గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. గౌడ జన హక్కుల పోరాట సమితి, మోకు దెబ్బ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడు అనంతుల రమేష్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు తడుక కొమురయ్య గౌడ్, యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు ఏరుకొండ కరుణాకర్ గౌడ్, గుండెబోయిన సుధాకర్ గౌడ్, ముత్యాల శ్రీనివాస్ గౌడ్, దొమ్మటి రాములు గౌడ్, కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

బస్టాండును పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

దాతృత్వం చాటిన బాదావత్ పవన్..

దహన సంస్కారాలకు ఆర్థిక సాయం అందజేత

అక్షర దర్బార్,కేసముద్రం: కేసముద్రం మండలం సబ్ స్టేషన్ తండాకు చెందిన బానోత్ హున్యా శనివారం అనారోగ్యంతో మృతి చెందారు.ఈ నేపథ్యంలో దహన సంస్కారాలకు ఆ నిరుపేద కుటుంబం ఇబ్బంది పడుతున్నారని స్థానికులు బాదావత్ పవన్ దృష్టికి తీసుకెళ్లారు. పేదరికంలో ఉన్న ఆ కుటుంబానికి మానవతా దృక్పథంతో వెంటనే స్పందించిన బాదావత్ పవన్ బాధితుడి దహన సంస్కారాలకు రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతుడి కుటుంబానికి అన్ని వేళల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నిరుపేద కుటుంబాలు ఏ కష్టంలో ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే తన వంతుగా సాయం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్ పృథ్వీ రాజ్, బానోత్ వీరన్న, ఉబ్బపల్లి కృష్ణ, భూక్య వీరు, వాంకుడోత్ చక్రు, బాదావత్ స్వామి, గుగులోత్ పార్వతి, బాధావత్ విజయ్, గుగులోత్ శివ, గుగులోతు వీరన్న, గుగులోతు రాజశేఖర్ ఉన్నారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న బాదావత్ పవన్

2కే రన్ వాయిదా..

అక్షర దర్బార్, భూపాలపల్లి: భూపాలపల్లిలో శ్రావణ్ రావు, రమేష్ నాయక్ ఆధ్వర్యంలో ఇవాళ నిర్వహించనున్న యాంటీ డ్రగ్స్ 2కే రన్ వర్షం కారణంగా వాయిదా పడినట్లు నిర్వాహకులు తెలిపారు.. యువత గంజాయి బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు.

కేసముద్రం బస్టాండ్ లో సౌకర్యాలు కల్పించాలి

అక్షర దర్బార్,కేసముద్రం : కేసముద్రం మండల కేంద్రంలోని బస్టాండులో కనీస సౌకర్యాలు కల్పించాలని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, సహాయ కార్యదర్శి మంద భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో బస్టాండ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బస్టాండ్ ను శుభ్రపరచి సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని, మూత్ర శాలలు, మరుగుదొడ్లతో పాటు తాగునీరు, కుర్చీల సౌకర్యం కల్పించాలని కోరారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరి

- నిర్వాహకులు నిబంధనలు పాటించాలి
- వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝూ
- మండపాల నిర్వాహకులతో సమావేశం

మాట్లాడుతున్న సీపీ అంబర్ కిషోర్ ఝూ

హాజరైన గణేష్ మండప నిర్వాహకులు

అక్షరదర్బార్, హన్మకొండ: పోలీసులు సూచించిన నిబంధనలను పాటిస్తూ భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రులను జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ నిర్వాహకులకు తెలిపారు. రాబోవు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ట్రైసిటీ పరిధిలో గణేష్ మండపాల నిర్వాహకులతో శనివారం కమిషనరేట్ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ముందుగా గణేష్ నవరాత్రి నిర్వహకులు పాటించాల్సిన నిబంధనలపై పోలీస్ అధికారులు పలు సూచనలు చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పసరి ముందుగా పోలీసుల అనుమతి పొందాలన్నారు. ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రొటోకాల్ వెబ్ సైట్ https://policeportal.tspolice.gov.in ద్వారా పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు. విద్యుత్ శాఖ అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలన్నారు. మండపాల కమిటీ వివరాలు, బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలన్నారు. మండపాల వద్ద మద్యం సేవించడం,పేకాట, లక్కీ డ్రాలు నిర్వహించడం, అశ్లీల నృత్యాలు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు, పాటలు పాడటం పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, అదనపు డీసీపీ రవి, ఏసీపీలు జితేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, తిరుమల్, నందిరాంనాయక్ తో పాటు స్పెషల్ బ్రాంచ్, స్థానిక ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ ను కలిసిన నాయిని రాజేందర్ రెడ్డి

నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరిన ఎమ్మెల్యే

అక్షరదర్బార్, హైదరాబాద్ : తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రి ఆరాతీశారు. ఎమ్మెల్యే నాయిని తన నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరారు. కాళోజీ కళాక్షేత్రం, నయీమ్ నగర్ బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతిని ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా హనుమకొండకు చెందిన డాక్టర్ తిరుణహరి శేషు ప్రభుత్వ పనితీరు, విధివిధానాల రూపకల్పనలో ఉన్న ముఖ్య అంశాలపై 34 ఆర్టికల్స్ తో రాసిన "కృషివలుడు" పుస్తకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

అక్షర దర్బార్, పరకాల : అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసి పరకాల పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం పురపాలక సంఘం కార్యాలయంలో అధికారులు, కౌన్సిలర్లతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నూతన అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరసింహ, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి

పీహెచ్సీలో మందులను పరిశీలిస్తున్న కలెక్టర్

అక్షర దర్బార్, నర్సంపేట: విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని వరంగల్ కలెక్టర్ సత్యశారదాదేవి సూచించారు. శనివారం ఖానాపూర్ మండలం అశోక్ నగర్ లోని కస్తూర్బా స్కూల్, ప్రభుత్వ పాఠశాల, అంగన్ వాడీ కేంద్రంతో పాటు పీహెచ్సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, వంట గదిని పరిశీలించారు. విద్యార్థులకు ఇచ్చే ఆహారం నాణ్యత ప్రమాణాలు పరిశీలనకు ఫుడ్ ఇన్ స్పెక్టర్ కు శాంపిల్స్ పంపించాలని తహసీల్దార్ కిరణ్ కుమార్ ను ఆదేశించారు. నాణ్యత పాటించని అశోక్ నగర్ స్కూల్ హెచ్ఎం, అంగన్వాడీ టీచర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ షోకాజ్ నోటీసులకు ఆదేశించారు. ఖానాపూర్ పీహెచ్సీలో గది పైకప్పు కురుస్తోందని గుర్తించి, మరమ్మతు కోసం రిపోర్ట్ అందజేయాలని డీటీడీవోను ఆదేశించారు.

పీఏసీఎస్ చైర్మన్ కు నాగూర్ల పరామర్శ

అక్షర దర్బార్, పరకాల : మాదారం పీఏసీఎస్ చైర్మన్ నల్లేల లింగమూర్తి తండ్రి నల్లెల్ల రాజయ్య పటేల్ అనారోగ్యంతో మృతి చెందారు. కాగా, శనివారం తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో రాకేష్, లాండే రాజు, నర్సింగరావు, పకిడే సాంబరావు, అల్లె చిరంజీవి, శ్రీనివాస్, కొమురయ్య, సంజీవయ్య, భాస్కర్, కుమార్, రాజు,నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హైడ్రా యాక్షన్ షురూ..

ఆరుగురు అధికారులపై క్రిమినల్ కేసులు

అక్షరదర్బార్, హైదరాబాద్ : హైదరాబాద్ నగర పరిధిలోని చెరువుల్లో అక్రమ కట్టడాలకు అనుమతులిచ్చిన అధికారులపై చర్యలు చేపట్టారు. ఈమేరకు ఆరుగురు అధికారులపై పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. హైడ్రా ఫిర్యాదు తో సైబరాబాద్ ఆర్థిక నేర యూనిట్లో కేసులు నమోదయ్యాయి. మరోవైపు హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలే లక్ష్యంగా హైడ్రా దూసుకుపోతోంది. తాజాగా చెరువుల్లో నిర్మాణాలు జరిపిన వారి నుంచి అనుమతులు ఇచ్చిన వారిపై హైడ్రా బుల్డోజర్ దృష్టి సారించింది. చెరువులు కట్టడాలకు అనుమతులు ఇచ్చిన ఆరుగురు అధికారులపై హైదరాబాద్‌లో సీపీ అవినాష్ మహంతి కేసులను నమోదు చేశారు. చందానగర్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సుధాంష్, బాచుపల్లి ఎంఆర్ఓ పై కేసు నమోదు అయ్యింది. మేడ్చల్ మల్కాజ్‌గిరి ల్యాండ్ రికార్డ్స్ హెచ్ఎండీఏ అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ సుధీర్ కుమార్‌పై కేసు నమోదు చేశారు. హెచ్ఎండీఏ సిటీ ప్లానర్ రాజకుమార్, నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణపై కేసులు నమోదు చేశారు. హైడ్రా సిఫారసులతో ఆరుగురు అధికారులపై పోలీసులు కేసులు ఫైల్ చేశారు.

సేవలే చిరస్థాయిగా నిలిచిపోతాయి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్, భూపాలపల్లి: నీటిపారుదల శాఖలో 31 ఏళ్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహించి శనివారం పదవీ విరమణ పొందుతున్న బిట్ల వెంకటేశ్వర్లు సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడారు. విధి నిర్వహణలో చేసిన సేవలే చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. పదవీ విరమణ పొందుతున్న వెంకటేశ్వర్లు శేష జీవితం సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. అనంతరం వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించారు.

ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలి

బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమండ్ల రాజేంద్రప్రసాద్ రెడ్డి

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ రెడ్డి

అక్షర దర్బార్, నర్సంపేట : విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకెళ్లాలని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమండ్ల రాజేంద్రప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం పాఠశాలలో జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ట్రస్మా, ప్రజ్ఞ వికాస తరంగిని ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్ర లేఖనం, వ్యాసరచన పోటీల్లో బాలాజీ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అక్షయ, ఇతిహాసిని జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో రియాజ్, క్రాంతి కుమార్, భవాని పాల్గొన్నారు.

అక్రమార్జనే టార్గెట్!

- హనుమకొండ ఎంఎల్ఎస్ గోదాము వద్ద అవగాహనతో కరప్షన్
- ఇక్కడ దందాలకు జిల్లా స్థాయిలోని ఓ అధికారి సంపూర్ణ సహకారం
- పౌరసరఫరాల సంస్థలో ఆయనపై గతంలోనే అక్రమాల ఆరోపణలు
- ఆరోపణలు కలిగిన వారికే ఈ గోదాము వద్ద పనిచేసే అవకాశం!
- ప్రభుత్వ నిఘా విభాగాల ఆరాలో వెలుగులోకి..

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి:

పౌరసరఫరాల సంస్థలో కొందరు అధికారులు అక్రమార్జనే తమ టార్గెట్ గా ముందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఆమ్ దాన్ ఎక్కువగా ఉండే పోస్టులను దక్కించుకొని అందిన కాడికి దండుకుంటున్నారు. అవగాహనతో సమకూరిన ఆదాయాన్ని వాటాలుగా పంచుకుంటున్నట్లు తెలుస్తోంది. హనుమకొండలోని మండల లెవెల్ స్టాక్ (ఎంఎల్ఎస్) పాయింట్ గోదాము వద్ద జరుగుతున్న అక్రమాల్లోనూ ఇదే పరిస్థితి కొనసాగుతున్నట్లు సమాచారం. నెలనెలా ఇక్కడ చౌక దుకాణాలకు అందజేసే ప్రజాపంపిణీ వ్యవస్థ (పీడీఎస్) రైస్ నుంచి తూకం వేయకుండా రూ.లక్షల బియ్యాన్ని మిగులుచుకొని మార్కెట్ కు తరలిస్తుండటం, సన్నబియాన్ని రేషన్ డీలర్లకు అందజేస్తుండటం ద్వారా డబ్బు వసూళ్లకు పాల్పడుతుండటం వంటివన్ని కూడా బాధ్యత గల అధికారుల మధ్య కుదిరిన అవగాహనతోనే సాగుతున్నట్లు తెలిసింది. ప్రధానంగా పౌర సరఫరాల సంస్థలోని ఓ అధికారి పూర్తిగా అన్నీ తానై సహకరిస్తుండటం వల్ల ఈ గోదాము వద్ద అక్రమాలు సాఫీగా నడుస్తున్నట్లు సమాచారం. సహకరిస్తున్నట్లు తెలిసింది. ఈ అధికారి పౌరసరఫరాల సంస్థలో ఉద్యోగంలో చేరినప్పటి నుంచి ఈ అధికారి ట్రాక్ రికార్డు పరిశీలిస్తే గతంలో ఏకంగా ఓ కుంభకోణంలోనే పాత్రధారిగా ఆరోపణలను ఎదుర్కొన్నారు.

ఆరోపణలు ఏమిటంటే

హనుమకొండ ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద అక్రమాలకు గొడుగు పడుతున్న పౌరసరఫరాల సంస్థలోని ఓ అధికారిపై గతంలో ఆరోపణలు వచ్చాయి. ఈయన జిల్లాల పునర్విభజనకు ముందు ఇదే సంస్థలో ఇక్కడ మరో బాధ్యతల్లో విధులు నిర్వహించారు. ఆ సమయంలో పౌరసరఫరాల సంస్థ ద్వారా రైతులకు అదనంగా డబ్బు చెల్లింపులు జరిగాయి. ఇందులో సదరు అధికారి పాత్ర ఉందనే ఆరోపణలపై అప్పట్లో విచారణ జరిగింది ఈ క్రమంలో ఆయనపై ప్రభుత్వం శాఖా పరమైన చర్యలు తీసుకుని రైతులకు జరిగిన ఎక్సెస్ పేమెంట్ రికవరీ బాధ్యతలు అప్పగించింది. ఆ తర్వాత బదిలీపై జిల్లాల విభజన అనంతరం ఇతర జిల్లాలో విధులు నిర్వహించిన అధికారి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఆయనే ప్రస్తుతం హనుమకొండ జిల్లాలోని ఎంఎల్ఏస్ పాయింట్స్ పర్యవేక్షణ బాధ్యతల్లో కీలకంగా వ్యవహరిస్తున్నట్లు తెలిసింది. అంతేకాదు హనుమకొండ ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద అక్రమాలకు ముందు ఉంటున్న ఒకరు కూడా గతంలో ఇక్కడికి రావడానికి ముందు ఓ మండలంలో విధులు నిర్వహించిన సమయంలో ఆరోపణలు ఎదుర్కొన్నారు. తాజాగా ఇదే హనుమకొండ జిల్లాలోని పరకాల ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద అనేక ఆరోపణలను ఎదుర్కొంటున్న ఓ ఉద్యోగిని కూడా తాజాగా హనుమకొండ ఎంఎల్ఎస్ పాయింట్ గోదాముకు బదిలీ చేసినట్లు సమాచారం. ఇలా ఆరోపణలను ఎదుర్కొంటున్న వారే హనుమకొండ ఎంఎల్ఎస్ గోదాము నిర్వహణ బాధ్యతల్లో కీలకం అవుతున్నారని ప్రభుత్వ నిఘా విభాగాల అధికారుల ఆరాలో వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తుంది.

ఎమ్మెల్యేకు పూలమొక్కను అందజేస్తున్న ఎస్సై క్రాంతికిరణ్

పాలకుర్తి ఎమ్మెల్యేను కలిసిన పెద్దవంగర ఎస్సై

అక్షర దర్బార్,తొర్రూరు: నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పెద్దవంగర ఎస్సై క్రాంతి కిరణ్ శనివారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అనంతరం ఎస్సైకి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా విధులు నిర్వహించాలని, అదేవిధంగా పార్టీలకు అతీతంగా పనిచేయాలని కోరారు.

ఆపదలో తోడుగా నిలిచిన స్నేహితులు

అక్షర దర్బార్,తొర్రూరు: 2004 పదో తరగతి బ్యాచ్ కి చెందిన ఎండీ.ఆయూబ్ కు ఆరోగ్యం బాగా లేకపోవడంతో విషయం తెలుసుకున్న తోటి మిత్రులు కలిసి రూ.10,200 సేకరించి మిత్రుల సమక్షంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్న మిత్రులను ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న మిత్రుడు ఆయుబ్ కు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు కొండ యాకన్న గౌడ్, గాట్ల భరత్, గుంటుక వెంకటేష్, బషిపంగు కృష్ణ, జెట్టి శ్రీనివాస్, గంధం శంకర్, పెద్దగాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న తోటి మిత్రులు

దంచి కొట్టిన వాన

- గ్రామాలకు రాకపోకలు బంద్
- భారీ వర్షంతో రైతుల్లో ఆనందోత్సహం

అక్షర దర్బార్,తొర్రూరు: శుక్రవారం సాయంత్రం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు తొర్రూరు మండలంలోని వాగులు, వంకలు పొంగిపొర్లాయి. శనివారం ఉదయం భారీ వర్షం దంచి కొట్టింది. దీంతో గ్రామాల ప్రజలు ఇంటికే పరిమితమయ్యారు. వర్షాలకు మూగజీవాలు మేతలేక అల్లాడిపోయాయి. రైతులు గత కొన్ని రోజులుగా ఎండలకు పంట పొలాలు ఎండిపోయి నేటి వానతో మళ్లీ చిగురుస్తున్నాయని ఆనందోత్సవం వ్యక్తం చేశారు. కంఠాయాపాలెం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో తొర్రూరు ఎస్సై జి.ఉపేందర్ వాగు వద్దకు చేరుకొని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి.

అంకితభావం కలిగిన వ్యక్తి వెంకటేశ్వర్లు

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, భూపాలపల్లి : విధుల్లో అంకితభావం కలిగిన వ్యక్తి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అని కలెక్టర్ల రాహుల్ శర్మ కొనియాడారు. శనివారం ఐడీవోసీ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పదవీ విరమణ సన్మాన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై వెంకటేశ్వర్లు దంపతులను సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వెంకటేశ్వర్లు తాను చేపట్టిన పదవులకు వన్నెతెచ్చారని కొనియాడారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధిలో అధికారుల పాత్ర ఎంతో కీలకమన్నారు. జిల్లాకు వచ్చిన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఎంతో అంకితభావంతో విధులు నిర్వహించారని కొనియాడారు.

వెంకటేశ్వర్లు దంపతులను సన్మానిస్తున్న కలెక్టర్

ఉద్యోగికి విరమణ తప్పదు

బాలాజీ మహిళా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ మోర్తాల రామరాజు

అక్షర దర్బార్, నర్సంపేట : ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని నర్సంపేట బాలాజీ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మోర్తాల రామరాజు అన్నారు. శనివారం పట్టణంలోని ఇండియన్ మెడికల్ హాల్లో నర్సంపేట ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ గోపాల్ పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథి హాజరై సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగంలో నిస్వార్థంతో సేవలందిస్తేనే ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారన్నారు. కార్యక్రమంలో వైద్యులు ఉదయ్ సింగ్, రవికృష్ణ, మనోజ్ లాల్, విరిన్ తదితరులు పాల్గొన్నారు

గోపాల్ దంపతులను సన్మానిస్తున్న తోటి సిబ్బంది, అధికారులు